రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జగ్గయ్యపేట అర్బన్ : స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు జాతీయజెండాలను ఎగురవేసి జెండా వందనం చేశారు. స్వాతంత్య్ర సాధనకోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆచరించి చూపిన అహింసామార్గంలోనే ఏదైనా సాధించవచ్చునని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్‌జీఎస్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఉదయభాను పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ అంకమరావు, కామర్స్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ పణితి రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

చిల్లకల్లు రోడ్‌లోని ఎస్‌పీటీ తోటలో ఉన్న నియోజకర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఉదయభాను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్య్ర భారతావని అన్ని రంగాలతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోభివృద్ధి సాధిస్తూ నేడు ప్రపంచ చిత్రపటంలో ప్రముఖస్థానంలో ఉందని కొనియాడారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్(చిన్నా), మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, మాజీ ఏఎంసీ చైర్మన్లు మానేపల్లి బ్రహ్మం, తుమ్మేపల్లి నరేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

చిల్లకల్లు(జగ్గయ్యపేట): స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను జగ్గయ్యపేట మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలతోపాటు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో జాతీయజెండాలను ఎగురవేసి జెండావందనం చేశారు. త్రివర్ణ పతాకాలతో ర్యాలీలు చేశారు. చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీ సాంబశివరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ సతీష్, తిరుమలగిరిలోని వెంకటేశ్వరస్వామి వారి ఆలయం వద్ద ఏసీ సాంబశివరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి చిన్నారులకు పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. రామ్‌కో సిమెంట్స్ కర్మాగారం వద్ద ప్రెసిడెంట్ ఆశిష్‌కుమార్ శ్రీవత్సవ జాతీయజెండాను ఎగురవేశారు.

ఆయా గ్రామాల్లో..

అనుమంచిపల్లిలో సర్పంచి పానుగంటి త్రివేణి, వేదాద్రిలో సర్పంచి పేరయ్య, అగ్రహారంలో సర్పంచి ఆవుల శ్రీనివాసరావు, పోచంపల్లిలో సర్పంచి బూతుకూరి లక్ష్మీనాగిరెడ్డి, గండ్రాయిలో సర్పంచి కొత్తపల్లి లూర్దుమేరి, అన్నవరంలో సర్పంచి వెంకటేశ్వర్లు జాతీయ జెండాలు ఎగరవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్‌ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు జెండా ఎగరవేశారు.

విద్యార్థినికి రూ.25వేల చెక్కు అందజేత..

మండలంలోని చిల్లకల్లు సమీపంలోని తక్షశిల పాఠశాల విద్యార్థిని శ్రీవల్లి 2023–24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 580 మార్కులు సాధించినందుకుగాను యాజమాన్యం అందించిన రూ.25వేల చెక్కును ఎస్‌ఐ సతీష్ అందించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్య్రం..

పెనుగంచిప్రోలు: ఎంతోమంది మహనీయుల త్యాగఫలమే దేశ స్వాతంత్య్రమని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, సర్పంచి వేల్పుల పద్మకుమారి పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు మండలంలో గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి వేల్పుల పద్మకుమారి, మండల పరిషత్ కార్యాలయం, ఆసుపత్రిలో ఎంపీపీ గాంధీ, ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్‌ఎంసీ చైర్మన్లు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డిటి భాస్కర్, శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఈవో లీలాకుమార్, మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు కోటేశ్వరి, మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ రామసుబ్బారెడ్డి జాతీయ జెండాలను ఎగురవేసి జెండా వందనం చేశారు.

పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ఎస్‌ఎంసీ చైర్మన్లు, సభ్యులు జాతీయ జెండాలు ఎగుర వేశారు. కార్యక్రమంలో శ్రీతిరుపతమ్మవారి ఆలయ చైర్మన్ జంగాల వాసు, నెడ్‌క్యాప్ మాజీ చైర్మన్ వేల్పుల రవికుమార్, మైనింగ్, పూసల కార్పొరేషన్ మాజీ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, కనకపూడి భాస్కరరావు, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, కనగాల శ్రీనివాసరావు, ఎంఈవో డి.రవీంద్ర, వైద్యాధికారి పి.ఇందిర, ఏపీఓ తిరుపతయ్య, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను వత్సవాయి మండలంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొలుసు రమాదేవి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ బి.అభిమన్యు, ఎమ్మార్సీ వద్ద ఎంఈవో ఎల్.నాగరాజు, జెడ్పీ పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యురాలు యేశపోగు దేవమణి జాతీయజెండాలను ఎగురవేసి జెండా వందనం చేశారు. గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు, సొసైటీ కార్యాలయాల వద్ద అధ్యక్షులు, పాఠశాలల్లో ఎస్‌ఎంసీ చైర్మన్లు జెండావందనం చేశారు. వత్సవాయిలోని శ్రీవాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని భరతమాతగా ప్రత్యేకంగా అలంకరించారు. వత్సవాయిలోని గాంధీపార్కు సెంటర్‌లోని గాంధీజీ విగ్రహానికి ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ దేవమణి, సర్పంచ్ భూక్యా సీతమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీలు కొలికపోగు వెంకటేశ్వర్లు, కాటేపల్లి రామతులసి, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బొగ్గవరపు రాజారావు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి గాదెల రామారావు, భూక్యా రాజానాయక్, సర్పంచులు, కొట్టె నగేష్, చావా దుర్గారాణి, అన్నెపాక ప్రణీత, పొన్నపూల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు:స్వాతంత్య్ర సముపార్జనకు ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతిఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపీపీ కోటేరు లక్ష్మి సూచించారు. వీరులపాడు మండలంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. జుజ్జూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కోటేరు లక్ష్మి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో అరుంధతీదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజకిషోర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ మహాలక్ష్మణుడు, ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఏపీవో జనార్దన్, ఎమ్మార్సీ వద్ద ఎంఈవో పాల్ కెనడి, ఆయా గ్రామాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ఎస్‌ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల వద్ద యాజమాన్యాలు జాతీయజెండాలను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.



జగ్గయ్యపేటలో 150 అడుగుల జాతీయజెండా స్తూపం వద్ద జెండావందనం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, చైర్మన్ రాఘవేంద్ర, మాజీమంత్రి నెట్టెం రఘురాం, కౌన్సిలర్లు, ఉద్యోగులు



జగ్గయ్యపేట వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండాపండుగలో పాల్గొన్న మాజీ విప్ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, కౌన్సిలర్లు, నాయకులు

తెలుగువారి త్యాగాలు మరువలేనివి : ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట అర్బన్: స్వాతంత్య్ర సముపార్జనలో తెలుగువారి త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) అన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 31వ వార్డు విష్ణుప్రియనగర్‌లోని 150 అడుగుల స్తూపం వద్ద గురువారం ఏర్పాటు చేసిన జాతీయజెండాను మాజీ మంత్రి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్య్ర ఫలాలు అందరికీ సమానంగా అందినపుడే నాటి త్యాగధనుల ఆత్మకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. మాజీమంత్రి నెట్టెం రఘురాం మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం మాజీ సైనికులు, మున్సిపల్ సిబ్బందికి మెమొంటోలను అందజేసి అభినందించారు.

ఆయా కార్యాలయాల వద్ద..

స్థానిక జీవీజే జెడ్పీ బాలుర హైస్కూల్, జెడ్పీ బాలికల హైస్కూల్, బలుసుపాడు రోడ్‌లోని బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకులం, పట్టణంలోని ఎస్టీ బాలుర గురుకులంలో ఎమ్మెల్యే తాతయ్య జాతీయజెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో డీటీ నాగరాజు, పోలీస్‌స్టేషన్, సీఐ కార్యాలయంలో సీఐ జానకీరామ్, ఎస్‌ఐలు సూర్యభగవాన్, పద్మారావు జాతీయజెండాను ఆవిష్కరించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ బాలాజీ, ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో డీఈఈ పరశురామ్, ఏఈ నరేంద్ర, ప్రభుత్వాస్పత్రిలో సూపరిండింటెంట్ డాక్టర్ హరీష్, విజ్ఞాన్ హైస్కూల్‌లో డైరెక్టర్ తన్నీరు సుధారాణి జాతీయజెండాలను ఆవిష్కరించారు. బాలుర హైస్కూల్‌లో సాంఘిక శాస్త్రంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు టీచర్ కొనకంచి శంకర్ రూ.10వేలతో బహుమతులు అందజేశారు. లిటిల్ ఏంజిల్స్, జేఆర్సీ, విశ్వభారతి, అమ్మాణీ విద్యాసంస్థలతోపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ జాతీయజెండాలను ఎగురవేశారు.

దశాబ్దాల పోరాట ఫలితమే స్వాతంత్య్రం

నందిగామ టౌన్: దశాబ్దాల స్వరాజ్య పోరాట ఫలితంగా దేశంలో స్వాతంత్య్ర కాంతులు వెలిగాయని నందిగామ మాజీఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద గురువారం ఆయన జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. జెండా వందనం చేశారు.ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మంచాల చంద్రశేఖర్, నాయకులు సూరె రామారావు, గుడివాడ సాంబశివరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పారుపల్లి హరిబాబు, మన్నెం దాసు, షేక్ జాఫర్, షేక్ యాకుబ్ వలీ, బండారు గంగమ్మ, మందా మరియమ్మ, షేక్ సైదా, బుగ్గినేని సురేష్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, కత్రి రవీంద్ర, ఓర్సు జ్వాలా, నల్లమల్లి మురళి, వడ్డెల్లి శ్రీను, పెద్దసంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని జెండావందనం చేశారు.

ఆర్డీవో కార్యాలయంలో..

నందిగామ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎ.రవీంద్రరావు, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ డాక్టర్ రవికిరణ్, పోలీస్ స్టేషన్‌లో సీఐ వైవిఎల్ నాయుడు, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఓర్సు లక్ష్మి, , మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆకుల హనుమంతరావు, గ్రామాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ఎస్‌ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు జాతీయజెండాలను ఆవిష్కరించి జెండావందనం చేశారు.

చందర్లపాడు మండలంలో..

చందర్లపాడు మండలంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పాల్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ధర్మరాజు జాతీయజెండాలను ఎగురవేశారు. గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు జాతీయపతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.



నందిగామలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు



నందిగామలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు



జుజ్జూరులో జెండావందనం చేస్తున్న ఎంపీపీ కోటేరు లక్ష్మి, అధికారులు, నాయకులు



నందిగామలో జెండా వందనం చేస్తున్న ఆర్డీవో రవీంద్రరావు, విద్యార్థులు



పేటలో జెండా వందనం చేస్తున్న డీటీ నాగరాజు, పాల్గొన్న రెవెన్యూ ఉద్యోగులు



చందర్లపాడులో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ జి.నాగమల్లేశ్వరి, అధికారులు, విద్యార్థులు



పేట 26వ వార్డులో జెండావందనం చేస్తున్న కౌన్సిలర్ సుందరమ్మ, వార్డు ప్రజలు



కంచికచర్లలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న పీహెచ్‌సీ డాక్టర్ మధురిమ, కేవీకే రావు



తిరుపతమ్మవారి ఆలయం వద్ద జెండావందనం చేస్తున్న చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఈఓ లీలాకుమార్



వత్సవాయి: గాంధీజీకి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ దేవమణి, సీతమ్మ



వత్సవాయిలో భరతమాత అలంకరణలో కన్యకాపరమేశ్వరీ అమ్మవారు



తిరుమలగిరిలో పలకలు పంపిణీ చేస్తున్న ఆలయ ఏసీ



రామ్‌కో సిమెంట్స్ కార్యాలయంలో...



తక్షశిల పాఠశాలలో..



పేట రిటైర్డు ఉద్యోగుల సంఘ కార్యాలయంలో..

అవార్డు గ్రహీతలకు అభినందనలు



మున్సిపల్ కమిషనర్‌ను అభినందిస్తున్న చైర్మన్ రాఘవేంద్ర, ఎమ్మెల్యే తాతయ్య తదితరులు

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేటకు చెందిన పలువురు అధికారులు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబరిచి స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ సృజన చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకోవడంపై ఆయాశాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తంచేశారు. జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగమల్లేశ్వరరావు, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ కొండపల్లి లక్ష్మీ సుజాత, సెబ్ సీఐ మణికంఠరెడ్డి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. వీరిని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మాజీవిప్ సామినేని ఉదయభాను, మాజీమంత్రి నెట్టెం రఘురాం, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, గురుకులం వైస్ ప్రిన్సిపాల్ టి.శౌరీలమ్మ, ఆయాశాఖల ఉద్యోగులు, కౌన్సిలర్లు, మున్సిపల్, ఎస్‌ఈబీ ఉద్యోగులు, నాయకులు అభినందించారు.

ఆర్డీవోకు అభినందనలు..

నందిగామటౌన్: ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులుగా ఆర్డీవో ఎ.రవీంద్రరావు, మున్సిపల్ ఏఈ ఫణి శ్రీనివాస్ అవార్డులు అందుకోవడంపై ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తంచేశారు.వారికి అభినందనలు తెలియజేశారు.

పండుగలా జెండావందనం



జెండావందనం చేస్తున్న సెబ్ సీఐ సత్యనారాయణ, ఉద్యోగులు

కంచికచర్ల : స్వాతంత్య్ర దినోత్సవాన్ని కంచికచర్ల మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్ర స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో వేమా సురేష్‌బాబు మాడుగుల మధుబాబు, బండి మల్లికార్జునరావు, రామకృష్ణ ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జాహ్నవి, సీఐ కార్యాలయంలో సీఐ చవాన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం, ఆయా గ్రామాల్లో సర్పంచులు బీ రవికుమార్, ఆనందజ్యోత్స్న, బుడ్డి విజయలక్ష్మి, జంగా సంతోషరావు, పి.నర్సమ్మ, కోదాటి సీతారాం, బి.సత్యనారాయణ, పి.సునీత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమ్రితసాయి, మిక్, ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్ జాతీయజెండాలను ఆవిష్కరించి జెండావందనం చేశారు.

క్లుప్తంగా

కార్మికులకు సత్కారం



పెనుగంచిప్రోలు: పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని పెనుగంచిప్రోలు సర్పంచి వేల్పుల పద్మకుమారి కొనియాడారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో స్థానిక పంచాయతీ ఆవరణలో గురువారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు నూతన యూనిఫాం అందజేసి సత్కరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ మాజీ చైర్మన్ వేల్పుల రవికుమార్, పూసల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చేని కుమారి, ఉపసర్పంచి బాడిశ పాపారావు, కార్యదర్శి శ్యామ్, మండల సమాఖ్య మాజీ అధ్యక్షురాలు కాకాని పద్మ, అంగన్‌వాడీ సిబ్బంది, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

మువ్వన్నెల గణనాథుడు



చిల్లకల్లు(జగ్గయ్యపేట) : స్వాతంత్య్ర దినోత్సవసందర్భంగా చిల్లకల్లులో జాతీయజెండా రంగులతో తయారు చేసిన స్వాతంత్య్ర గణనాథుడి విగ్రహం ప్రత్యేకాకర్షణగా నిలిచింది. జగ్గయ్యపేట–వైరా రహదారి డివైడర్‌లో ఏర్పాటు చేసిన ఈ గణనాథుడి విగ్రహాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

గ్రీనరీ పనులకు శంకుస్థాపన



జగ్గయ్యపేటఅర్బన్: స్థానిక విష్ణుప్రియనగర్‌లోని 150 అడుగుల జాతీయజెండా స్తూపం ఆవరణలో రూ.25లక్షలతో చేపట్టిన గ్రీనరీ తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తాతయ్య, మాజీమంత్రి నెట్టెం రఘురాం, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, ఆయా పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

మిలటరీ రాజుకు సన్మానం



జగ్గయ్యపేటఅర్బన్: స్వాతంత్య్ర దినోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక ఫ్రెండ్స్ రిక్రియేషన్ ఆధ్వర్యంలో సైనికోద్యోగి గోనుగుంట్ల రాజును ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం ఒరిస్సాలో సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గోనుగుంట్ల రాజును స్వాతంత్య్ర దినోత్సవం రోజున సత్కరించుకోవడం ఆనందంగా ఉందని ఫ్రెండ్స్ రిక్రియేషన్ సభ్యులు పేర్కొన్నారు.కార్యక్రమంలో భూపతి ట్రాన్స్‌పోర్ట్ అధినేత రాంబాబు, రిక్రియేషన్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది ఆరేపల్లి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు ఆర్టీసీ హనుమంతరావు, సాగర్, రాజ్‌కిషోర్, నాని, ఎర్ర రాము, రాజశేఖర్, గద్దం రమేష్, మహేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు



జగ్గయ్యపేటఅర్బన్: స్థానిక విజ్ఞాన్ స్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.కాకానినగర్‌లోని స్కూల్‌లో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు జాతీయజెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. విద్యార్థుల వేషధారణలు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

నేడు అన్నా క్యాంటీన్ ప్రారంభం

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని చిల్లకల్లు రోడ్డు కమలా సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం 7.30 గంటలకు ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురాం కలిసి ఈ క్యాంటీన్ ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.